# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

బుధవారం 15 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 15, 2023

NAGARKURNOOL

పేజీలు : 12
PAGES






కోస్గిలో కాంగ్రెస్ నాయకుల దాడిలో ధ్వంసమైన కారు, గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త

## కాంగ్రెస్ గూండాగిరి

- కోస్గి, సర్జఖాన్‌పేట్‌లో హల్‌చల్
- ప్రచారానికి వచ్చిన సోమశేఖర్‌రెడ్డి అనుచరులపై రాళ్ల దాడి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట
- రెండు వాహనాల అద్దాలు ధ్వంసం
- ఏడుగురు గులాబీ పార్టీ నేతలకు గాయాలు
- పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే ఫిర్యాదు
- ఓటమి భయంతోనే దాడులు
- పట్నం నరేందర్‌రెడ్డి

5



నాగర్‌కర్నూల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి సతీమణి జమున



కొల్లాపూర్‌లో బీరంకు మద్దతుగా ఆయన సతీమణి విజయమ్మ ప్రచారం

8 & 9



అచ్చంపేటలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న విప్ గువ్వల సతీమణి అమల

# సకుటుంబ సమేతంగా..

- ఎన్నికల ప్రచారంలో నేతల ఫ్యామిలీలు
- పతుల కోసం సతుల క్యాంపేయిన్
- బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా..
- పల్లె, పట్నం జనంతో మమేకం
- ప్రతి గడపనూ సందర్శిస్తూ..
- ప్రజల ఓటును అభ్యర్థిస్తూ..
- సెగ్మెంట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు

అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకున్నది. నామినేషన్లు వేసిన అభ్యర్థుల ప్రచారం ఊపందుకున్నది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. మద్దతుగా సకుటుంబ సపరివార సమేతంగా ఆయా సెగ్మెంట్లలోని క్యాంపేయిన్లలో విస్తృతంగా పాల్గొంటున్నారు. పతుల కోసం సతులు.. ఫ్యామిలీ మెంబర్స్ ప్రచారంలో దూకుడు పెంచారు. పాలమూరులో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భార్య శారద, కూతుళ్లు శ్రీహిత, శ్రీహర్షిత, వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డి భార్య వాసంతి, కూతుళ్లు ప్రత్యూష, తేజశ్విని, అల్లుడు ప్రమోద్‌రెడ్డి, అచ్చంపేటలో విప్ గువ్వల భార్య అమల, సోదరుడు రమేశ్, నాగర్‌కర్నూల్‌లో మర్రి సతీమణి జమున, కుమారుడు శశిధర్‌రెడ్డి, తమ్ముడు వెంకట్‌రెడ్డి, కొల్లాపూర్‌లో బీరం తల్లి బిచ్చమ్మ, భార్య విజయమ్మ, దేవరకద్రలో ఆల సతీమణి మంజుల, కూతురు ప్రీతి, జడ్చర్లలో లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి, నారాయణపేటలో రాజేందర్‌రెడ్డి భార్య స్వాతిరెడ్డి, మక్తల్‌లో చిట్టెం సతీమణి సుచరితారెడ్డి, కుమారుడు చాణక్యారెడ్డి, గద్వాల సెగ్మెంట్‌లో బండ్ల సతీమణి జ్యోతి, కొడుకు సాయి సాకేత్‌రెడ్డితోపాటు కుటుంబ సభ్యులు ఓటర్లతో కలిసిపోతున్నారు. గెలుపే లక్ష్యంగా నిత్యం పల్లె, పట్నం అన్న తేడా లేకుండా చేరుతున్నారు. గడపగడపనూ సందర్శించి.. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని జనానికి వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

- నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/అచ్చంపేట/కొల్లాపూర్, నవంబర్ 14



మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## అభివృద్ధికి పట్టం కట్టండి

- 19న కల్వకుర్తిలో సీఎం కేసీఆర్ సభ
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

12

తాడూర్ మండలం మేడిపూర్ ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



## రైతును రాజును చేస్తాం

- బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- తాడూరు మండలంలో ఎన్నికల ప్రచారం

12

12

## నియంతలను తరిమి కొడదాం

- బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- జూపల్లి ముఖ్య అనుచరుడు నాగశేషయ్యతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

అగ్రహారంతండాలో గిరిజన మహిళలతో విప్ గువ్వల బాలరాజు



## కాంగ్రెస్‌ను నమ్మితే కారు చీకట్లే..

- ఓటమి భయంతోనే నాపై దాడులు
- ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

వివరాలు 12లో..